**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.31.07-2018.**

# <u>భార్యను వేదించిన కేసులో భర్తకు జైలు శిక్ష మరియు జరిమాన</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన**క్రైం.నెం.85/ 2012 సెక్షన్ 498-ఎ ఐ.పి.సి.** కేసులో నిందితుడైన విజయవాడ, భవానీపురానికి చెందిన జింకా ప్రకాష్(34)కు ది.31.07.2018న అడిషనల్ చీఫ్ మెట్రో పాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో నేరం ఋజువైనందున నిందితులకు ఆరు నెలలు జైలు శిక్ష మరియు రూ.700/- జరిమాన విదిస్తూ కోర్టు తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి విజయవాడ, భవానీపురంకు చెందిన జింకా రాజేశ్వరి(26) ఒక పాప మరియు ఒక బాపు సంతానం తన భర్త అయిన జింకా ప్రకాష్ ఆటో నడుపుతాడు ప్రతిరోజు ఆటో నడిపి వచ్చిన సంపాదన అంతా తన త్రాగుడుకు ఖర్చు చేస్తు, కుటుంబ పోషణకు సరిగా డబ్బులు ఇవ్వకుండా అడిగితే కొడుతూ, తిడుతూ, శారీరకంగా, మానశికంగా వేదిస్తుండేవాడు. ది.29.01.2012వ తేది రాత్రి రోకలి బండతో కొట్టి చంపుతానని బెదిరించినట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ వి.జానకి రామయ్య గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడంజరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన విజయవాడ, భవానీపురానికి చెందిన జింకా ప్రకాష్(34)పై కేసు నిరూపించ బడటంతో, అడిషనల్ చీఫ్ మెట్రో పాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీమతి వి.రాజేశ్వరి గారు, ఈ రోజు అనగా ది.31.07.2018న నిందితునకు ఆరు నెలలు జైలు శిక్ష మరియు రూ.700/- జరిమాన విధించడం జరిగింది. ఈ కేసును ప్రాసిక్యూషన్ తరుపున శ్రీమతి ఆర్.గీత గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, ఏడుగురు సాక్షులను విచారించడం జరిగింది.

---xx---